క్లుప్తంగా

పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

పాలకుర్తి: పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మండలంలోని రామారావుపల్లిలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల జాబితాలో కొంత మంది అర్హులకు అన్యాయం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై గ్రామస్థాయిలో అధికారులు మరోసారి సర్వే నిర్వహించి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీవో పూర్ణచందర్‌రావు, తహసీల్దార్ జ్యోతి, పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, మాజీ ఎంపీపీ గంగాధర రమేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్దిర్యాలలో..

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని మద్దిర్యాలలో ఆదివారం ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అందజేశారు. తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్, ఎంపీడీవో ఎం ఏ.అలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, ఉపాధ్యక్షుడు మడ్డి తిరుపతిగౌడ్, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి పెంద్రు హన్మాన్‌రెడ్డి, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, ఉరిమెట్ల రాజలింగం, దొరిశెట్టి రాజేందర్, భోజన్న, ముక్కెర మల్లయ్య, శ్యాంసుందర్ ఉన్నారు.

బహిరంగ సభ జయప్రదం చేయండి

సుల్తానాబాద్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ థామస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా తిప్పారం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా బోయిని రంజిత్, కార్యదర్శిగా దాసరి సంపత్‌ను నియమించారు. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎనుగందుల నాంపల్లి, నాయకులు కనకం శంకర్, లక్ష్మణ్, ప్రభాకర్, రాజేశం, శ్రీనివాస్, కొమురయ్య, ప్రవీణ్, మాణిక్ పాల్గొన్నారు.

కార్పొరేటర్లకు సన్మానం



సన్మానిస్తున్న శ్రీనివాస్

రామగుండం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్లు కన్నూరి సతీశ్‌కుమార్, ముదాం శ్రీనివాస్‌ను సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాస్, ఇసంపెల్లి తిరుపతి, మద్దికుంట శంకర్, శివరాత్రి గంగాధర్, దారంగుల కుమార్, బదావత్ సారయ్య నాయక్, అత్తరొద్దీన్, ఆసాది వేణుగోపాల్, కత్తెరమల్ల నర్సింగ్, ఇంతియాజ్, నయీంపాషా ఉన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడికి సన్మానం



సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్య్ర సమరయోధుడు ఎరబాటి రాజేశ్వర్ రావు(96)ను సన్మానించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, డీటీ శంకర్, ఎంఈవో మహేశ్, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఆర్‌ఐలు రాజేందర్, అజీమ్, నిహారిక, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు, పీఏసీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రదీప్‌కుమార్‌కు ఇన్నోవేషన్ అవార్డు

రామగుండం: రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) విలేజ్ ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు–2025ను ఎల్లంపల్లికి చెందిన గోలివాడ ప్రదీప్‌కుమార్ అందుకున్నారు. నీటిపై తేలియాడే సైకిల్‌ను రూపొందించగా టీజీఐసీ దానిని ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి సాగర్ టీజీఐసీ అవార్డును ప్రదీప్‌కుమార్‌కు ప్రదానం చేశారు. అవార్డు ప్రదానోత్సవానికి ఎల్లంపల్లి పంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులు, ధర్మాజీ శ్రీనివాస్, బోరె రాజ్‌కుమార్, గుమ్ముల కిరణ్, రాజ్‌కుమార్, గుమ్ముల నారాయణ హాజరయ్యారు.



ఎలిగేడు: జాతీయ జెండాతో అరవి పాఠశాల విద్యార్థులు



పెద్దపల్లిరూరల్: ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో జెండా వందనం



మంథని: జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీవో సురేశ్



సుల్తానాబాద్‌రూరల్: పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం



జ్యోతినగర్: జెండా వందనం చేస్తున్న బాబర్ సలీంపాషా



రామగుండం: జెండా వందనం చేస్తున్న బీ-థర్మల్ ఎస్‌ఈ పి.విజేందర్



రామగిరి: ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో శైలజారాణి



గోదావరిఖని: జెండా ఎగురవేస్తున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి



ముత్తారంలో జెండా వందనం



ఓదెల ఎంపీడీవో కార్యాలయంలో..

మువ్వన్నెల రెపరెపలు

జిల్లావ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా మండలాలు, గ్రామాల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలు, సింగిల్ విండో కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. – సాక్షి నెట్‌వర్క్



గోదావరిఖని: ఏసీపీ కార్యాలయంలో..



గోదావరిఖనిటౌన్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి టి.శ్రీనివాసరావు



జూలపల్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట జెండావిష్కరణ



సుల్తానాబాద్: మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా వందనం



ధర్మారం: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్



కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



పాలకుర్తి: స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు



యైటింక్లయిన్‌కాలనీ: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గోదావరిఖని: ఆర్జీ-1 ఏరియాలో నృత్యం చేస్తున్న చిన్నారులు



కాల్వశ్రీరాంపూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శంకర్

చివరి లబ్ధిదారుడి వరకు పథకాలు అమలు చేస్తాం

ఎలిగేడు/సుల్తానాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన నాలుగు పథకాలను క్రమ పద్ధతిలో అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు అమలు చేస్తామని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మండలంలోని శివపల్లి, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో నాలుగు పథకాల కార్యక్రమాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబితాపై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారించి అర్హత ఉంటేనే అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పథకాలు రాలేదని అందిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి అర్హత కలిగిన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్హులందరికీ ఈ నాలుగు పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, మండల ప్రత్యేక అధికారి నరేశ్‌కుమార్, తహసీల్దార్‌లు బషీరోద్దీన్, మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవోలు భాస్కర్‌రావు, దివ్యదర్శన్‌రావు, ఎంపీవో అరిఫ్, ఏవో ఉమాపతి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

జూలపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని కోనరావుపేటలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఆదివారం మంజూరు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణమాఫీ రాని రైతులు ఆందోళన పడొద్దని, ప్రతీ రైతుకు రుణమాఫీ నిధులు వస్తాయన్నారు. పెద్దపల్లిలో బస్‌డిపో ప్రారంభం కాగానే కోనరావుపేటకు బస్సు ప్రారంభిస్తానని పేర్కొన్నారు. మండల ప్రత్యేకాధికారి వెటర్నరీ ఏడీ శంకర్, తహసీల్దారు స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, ఏవో ప్రత్యూష, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎలిగేడు: మంజూరు పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలు పంపిణీ



రామగిరి: మంజూరు పత్రం అందిస్తున్న అధికారి



ఓదెల: మంజూరు పత్రం అందిస్తున్న సీఈవో నరేందర్

మంథని: మండలంలోని అడవిసోమన్‌పల్లిలో ఆదివారం ప్రజాపాలనలో భాగంగా నాలుగు నూతన పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి పథకాల మంజూరు పత్రాలు అందించారు. పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు శశిభూషణ్ కాచే, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓదెల: అర్హులందరికీ నాలుగు పథకాలు మంజూరు అవుతాయని జెడ్పీ సీఈవో నరేందర్ అన్నారు. మండలంలోని శానగొండలో నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు సీఈవో మంజూరు పత్రాలు అందజేశారు. సీఈవో మాట్లాడుతూ పథకాలు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల మంజూరు విషయంలో ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు. దళారుల బారిన పడకుండా నేరుగా పథకాల మంజూరు కోసం స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. తహసీల్దార్ యాకయ్య, ఎంపీడీవో తిరుపతి, ఏవో భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామగిరి: మండలంలంలోని రత్నాపూర్‌లో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆదివారం మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఆర్డీవో సురేశ్ అందజేశారు. ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీవో ఉమేశ్, ఏవో చిందం శ్రీకాంత్, ఏపీవో లక్ష్మణ్, ఏఈవో అరవింద్, కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని మచ్చుపేటలో ఆదివారం ప్రభుత్వ పథకాల ఎంపిక లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను డీఆర్‌డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ కాళిందని అందజేశారు. మండల వ్యవసాయాధికారి అనూష, ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని అంకంపల్లెలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ ఎండీ వకీల్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, స్పెషలాఫీసర్ శ్రీమాల, ఏవో నాగార్జున, ఏపీవో మంజుల, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఆర్‌ఐలు రాజేందర్, అజీమ్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో సింగరేణి కీలకపాత్ర



ప్రత్యేక వాహనంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: రాష్ట్ర పురోభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలకపాత్ర పోషిస్తోందని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. సెక్యూరిటీ సిబ్బందితో గౌరవవందనం స్వీకరించారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సేవా అధ్యక్షురాలు వనజ, బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, సీఎంవోఏఐ అధ్యక్షుడు మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం రాముడు, రక్షణ అధికారి రవీందర్, స్టోర్స్ డీజీఎం సుజన్ మెహ్రా, వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, మండల కేంద్రానికి చెందిన డాక్టర్ విజయ్‌కుమార్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. పదో తరగతిలో 9.7, 9.5 జీపీఏ సాధించిన వైష్ణవికి రూ.12వేలు, సాహితికి రూ.8వేలు డాక్టర్ విజయ్‌కుమార్ అందజేశారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన శశిరేఖకు, యశ్వంత్‌కు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి నగదు ప్రోత్సాహకం అందజేశారు.

మ్యూజికల్ నైట్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మ్యూజికల్ ఈవెనింగ్–2025 ఆకట్టుకుంది. పర్మినెంట్ టౌన్‌షిప్ జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలోని లలిత కళా ప్రాంగణంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సీజీఎం చందన్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ప్లేబ్యాక్ సింగర్స్ రోహిత్, శిరీష, లాస్యప్రియ గీతాలు ఆలపించారు.

సింగరేణి వార్తలు

సింగరేణి గనుల్లో మహిళా ఉద్యోగుల శకం

గోదావరిఖని: సింగరేణి భూగర్భగనుల్లో మహిళా ఉద్యోగుల శకం మొదలైందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జీఎం ఆఫీస్, జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన హాజరై జెండా ఎగురవేశారు. కోలిండియాలోనే అత్యుత్తమ సంస్థగా సింగరేణి ఎదిగిందని, దక్షిణ భారతావనికి వెలుగునివ్వడంలో సింగరేణీయుల పాత్ర కీలకమన్నారు. ఆర్జీ–1 ఏరియా 92శాతం ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్ ట్రెయినీ మైనింగ్, ఈఅండ్‌ఎం పర్సనల్, అసిస్టెంట్ ఫోర్మెన్ (ఎలక్ట్రికల్), ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ వంటి ఉద్యోగాల్లో మహిళలను నియమించుకోవడంలో సింగరేణిలో నూతన శకం మొదలైందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను జీఎం సన్మానించారు. ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంవోఏఐ అధ్యక్షుడు కోల మల్లేశ్, అధికారులు కిరణ్‌బాబు, గోపాల్‌సింగ్, దాసరి వెంకటేశ్వర్‌రావు, సాయిప్రసాద్, ఆంజనేయప్రసాద్ పాల్గొన్నారు.



బెలూన్లు ఎగురవేస్తున్న జీఎం లలిత్‌కుమార్

హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలి

రామగిరి: ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి హక్కుల కోసమే కాకుండా బాధ్యతలు కూడా తెలుసుకొని జీవించాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జీఎం కార్యాలయంలో ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ–3 జీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. సెక్యూరిటీ సిబ్బంది, విద్యార్థులు కవాతు నిర్వహించిన అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, సీ.హెచ్.వెంకటరమణ, సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి, ఏపీఏ జీఎం సతీమణి విజయలక్ష్మి, అధికారులు బి.సుదర్శనం, శ్రీహరి పాల్గొన్నారు.



జెండావిష్కరణలో జీఎం ఎన్.సుధాకర్‌రావు



ఆర్జీ-1 ఉత్తమ ఉద్యోగులతో జీఎం లలిత్‌కుమార్



ఆర్జీ-2 ఉత్తమ ఉద్యోగులతో జీఎం వెంకటయ్య

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

గోదావరిఖని: రెండు ఏరియాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉద్యోగులను ఆదివారం ఘనంగా సన్మానించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో ఆర్జీ–1, 2 జీఎంలు లలిత్‌కుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం



ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని వెన్నంపల్లిలో వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ఓదెల టీం సభ్యులకు ఎమ్మెల్యే ఆదివారం ట్రోఫీతో పాటు రూ.5వేల నగదు బహుమతి అందించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, కలవేన రమేశ్, జిన్న రాంచంద్రారెడ్డి, పనాస మల్లయ్య పాల్గొన్నారు.